తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-05- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 39 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే



- హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ
- ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు
- మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి
- దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.

మిగతా 2లో..

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

- రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ
- ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని మండిపాటు
- ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య

2లో..



# బహిరంగ చర్చకు సిద్ధం

- ఢిల్లీలో ఉండే మోడీ అయినా..
- గల్లీలో ఉండే కేడీ అయినా..
- రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి
- బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ విజయ భేరి సభలో సీఎం ఈ మేరకు పేర్కొన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడిరచారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు.

మిగతా 2లో..

# గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా అడుగులు..

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గ్రీన్ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకోసం కోల్ గ్యాసిఫికేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ డైవర్సిఫికేషన్, పెద్దమొత్తంలో మొక్కల పెంపకం, తవ్వకం పూర్తయిన గనుల రీపర్పసింగ్ వంటివాటిపై మోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పుకొచ్చారు. ఇవాళ (శుక్రవారం) హైదరాబాద్‌లో అట్టహాసంగా వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

2లో..






# అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

- అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- హనుమంతుడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌కు, ప్రపంచానికి మన బలమేంటో తెలిసిందన్న కేంద్ర మంత్రి
- అల్లూరి పుట్టిన గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడిరచారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ,

2లో..

# ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరుపై సమావేశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం గురువారం( జులై 03)న సోమాజీగూడలోని యశోద హాస్పిటల్‌లో అడ్మిటయిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలిసి పరామర్శించేందుకు పలువురు పార్టీ నేతలు హాస్పిటల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారితో అధినేత కేసీఆర్ ఇష్టాగోష్టి నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారితో ఆయన చర్చించారు. రైతులకు యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు, తదితర ప్రజా సమస్యలు, వర్తమాన అంశాలపై పార్టీ నేతలు, ఉద్యమకారులతో నుంచి మాజీ సీఎం కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.

మిగతా 2లో..



# నీళ్లు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం..

హరీశ్‌రావు హెచ్చరిక

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున (04.07.2005) మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు.





తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడిరచారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.



# బహిరంగ చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు సీఎం. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు.

**`రైస్ ఉత్పత్తి, కొనుగోలు**

ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



# గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా అడుగులు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న సుస్థిర మైనింగ్ పద్ధతులను తెలుసుకోవడంలో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు చాలా కీలకమని కిషన్‌రెడ్డి వెల్లడిరచారు. మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఈ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుందని ఉద్ఘాటించారు. బొగ్గు, గనుల రంగం ఆత్మనిర్భరత సాధించాలంటే ప్రపంచస్థాయి ఆలోచనల అమలు అవసరమని చెప్పుకొచ్చారు. ప్రకృతిని, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తేనే సుస్థిర మైనింగ్ సాధ్యమని తెలిపారు. బొగ్గు, ఇతర మినరల్స్ ఉత్పత్తి, ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికతకు ప్రోత్సాహం అందించడం మోదీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు కిషన్‌రెడ్డి. ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో.. బాధ్యతాయుతంగా మైన్ క్లోజర్‌పై దృష్టిపెట్టడం కూడా చాలా కీలకమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఇందుకోసం సింగిల్ విండో సిస్టం తీసుకొచ్చామని అన్నారు. ఇందుకోసం త్వరగా అనుమతులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. గనుల కోసం భూములు ఇస్తున్న వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు మోదీ సర్కార్ కృషిచేస్తోందని చెప్పుకొచ్చారు. ఇన్సెంటివ్స్ ఇస్తున్నాం, పరిశోధనలకు, అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ ద్వారా ఎక్స్‌ప్లొరేషన్‌ను మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్రప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.



# ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరుపై సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా ఎరువుల కొరత, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి వంటి అంశాలను పార్టీ నేతలు అధినేత దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. మరోవైపు తనను కలిసేందుకు వచ్చిన పార్టీ నేతలకు కేసీఆర్ తన ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు. అయితే గత రెండ్రోజులుగా నీరసంగా ఉండడంతో తన వ్యక్తిగత వైద్యుడి సలహా మేరకు మాజీ సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం సోమాజిగూడలోని యశోదా హాస్పిటల్‌కు వచ్చారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గురువారం రాత్రి 9.30 గంటలకు ఆయన ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. నీరసంగా ఉండడంతో కేసీఆర్ హాస్పిటల్‌కు వచ్చారని.. ప్రస్తుతతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.



# నీళ్లు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం..

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ పార్టీ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు.



## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

(మొదటి పేజీ తరువాయి)

"మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. 'భారతదేశం కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడిరచిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు.



"బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.


# చెల్లని రూపాయిగా మిగిలిపోయిన చేవెళ్ల డిక్లరేషన్

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. చెల్లని రూపాయిగా చేవెళ్ల డిక్లరేషన్ మిగిలిపోయిందని తీవ్రంగా విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే గారూ, మీ 2023 చేవెళ్ల డిక్లరేషన్ గుర్తుందా? కేవలం చెల్లని రూపాయిగా మిగిలిపోయిన ఈ మాయదారి డిక్లరేషన్ గురించి ఈ రోజు ఎల్బీ స్టేడియంలో మీరు మాట్లాడతారని ఆశిస్తున్నాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నాడు కాంగ్రెస్ అందరికీ ఆమోదయోగ్యంగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పారు. కానీ నేడు రిజర్వేషన్లు పెంచామని చెప్పి, మాదిగ ఉపకులాలను, మాల ఉపకులాలను నిలువునా మోసం చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2 నియామకాల్లో వర్గీకరణ అమలు చేయకుండా అన్ని ఉపకులాలకు అన్యాయం చేసిన పార్టీ మీ కాంగ్రెస్. కావాలంటే రేవంత్ రెడ్డిని అడగండి అని ఖర్గేకు ఆర్ఎస్పీ సూచించారు.

కేసీఆర్ 10 లక్షలు ఇచ్చే దళిత బంధు కన్నా బాగా 2 లక్షలు పెంచి, రూ. 12 లక్షలతో అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. అధికారంలోకి వచ్చాక రెండు సార్లు వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టింది మీ కాంగ్రెస్ పార్టీ. ఈ పథకం కింద నేటికీ ఒక్క లబ్ధిదారుడిని కూడా ఎంపిక చేయలేకపోయారు, ఎందుకు? కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, అన్ని కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రైవేట్ కంపెనీల్లో కూడా రిజర్వేషన్లు కల్పిస్తామని మీరు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క కాంట్రాక్టు అయినా ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చారా? కనీసం కొడంగల్‌నారాయణపేట పథకంలో కూడా ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్ల జాడ లేదు! ఈ వివరాలు కూడా మీరు ఈ రోజు వెల్లడిరచాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.



# ఆశలు వదులుకోవాల్సిందేనా

- సిగాచీ పేలుడులో 9 మంది గల్లంతు
- కాంట్రాక్టు కార్మికులపై నో క్లారిటీ..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

పాశమైలారం సిగాచీ పరిశ్రమలో పేలుడు జరిగి 5 రోజులు గడుస్తున్నా మృతుల సంఖ్యపై సందిగ్ధత వీడటం లేదు. శిథిలాల తొలగింపు పూర్తికావొస్తున్నా.. గల్లంతైన వారి ఆచూకీ లభించకపోవడంతో బాధిత కార్మిక కుటుంబాల్లో రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ దుర్ఘటనలో మొత్తం 40 మంది ప్రాణాలు కోల్పోగా.. 9 మంది ఆచూకీ గల్లంతైనట్టుగా యాజమాన్యం ప్రకటించింది. దుర్ఘటన జరిగిన ప్రాంతంలో శిథిలాల ఏరివేత దాదాపుగా పూర్తికావచ్చింది. అణువణువూ జల్లెడ పట్టినప్పటికీ 9 మంది కార్మికుల జాడలు ఇంకా తెలియడంలేదు. ప్రమాదంలో గల్లంతైన వారి సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని తెలంగాణ రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ గుర్తించినట్లు సమాచారం. దీంతో బాధిత కుటుంబాల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. ఈ క్రమంలోనే ఐలా భవనంలో బాధిత కుటుంబాలతో సీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మా పరిస్థితి ఏంటని.. తమవారిపై ఆశలు వదులుకోవాల్సిందేనా అంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆయనను నిలదీశారు. చాలామంది కాలిపోయినట్టుగా గుర్తించాం. కచ్చితంగా అందరికీ న్యాయం చేస్తామంటూ సీఎస్ హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం బాధితుల కుటుంబీకులు కొందరు జిల్లా కలెక్టర్ కాళ్లపై పడి తమకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు. గల్లంతైన కార్మికుల మృతదేహాల ఆచూకీ తెలియకపోవడంతో ప్రమాదంలో వారు పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. లాకర్ రూంలో లభించిన సెల్ ఫోన్లు కాంట్రాక్టు కార్మికులవేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టు కార్మికుల గురించి యాజమాన్యమూ ఎలాంటి ప్రకటనా చేయలేదు. దీంతో మృతదేహాలు లభ్యం కాకపోతే బాధిత కుటుంబాలకు నష్టపరిహారం వచ్చే అవకాశం లేనట్టేనని తెలుస్తోంది. ఈ విషయమై సీఎస్ క్లారిటీ ఇవ్వకపోవడమే కారణంగా భావిస్తున్నారు. అంతేగాక, ఇప్పటివరకూ ప్రభుత్వం గల్లంతైన కార్మికుల విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
శనివారం-05- జూలై 2025



# దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్‌నే రక్ష

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన సామాజిక న్యాయ సమర భేరి సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశానికి, రాష్ట్రానికి రక్షణగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.
తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడం, సంక్షేమ కార్యక్రమాల అమలుతో రాష్ట్రం అభివృద్ధి మార్గంలో సాగుతోందని అన్నారు.
గత ప్రభుత్వ సమయంలో తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని ఆపకుండా కొనసాగిస్తోందని తెలిపారు.
బీజేపీ బూటకపు గుజరాత్ మోడల్‌ను ప్రజలకు చూపించి అధికారంలోకి వచ్చిందని ఎంపీ విమర్శించారు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో పాల్గొన్నానని, అక్కడ అభివృద్ధి అనేది కనిపించలేదని చెప్పారు. బీజేపీ నాయకులు మతోన్మాదాన్ని నమ్మితే, రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని నమ్ముతున్నారని వ్యాఖ్యానించారు.
దేశ ఆస్తులన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తూ బీజేపీ పాలన సాగుతోందని విమర్శించారు. మైనారిటీలపై, మహిళలపై వివక్ష చూపుతూ దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆమె అన్నారు. ఈ అణచివేతలను ప్రతి అడుగులోనూ ప్రశ్నిస్తున్నవారు రాహుల్ గాంధీ మాత్రమేనని చెప్పారు.
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురాలి అని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త రాహుల్ గాంధీ సైనికుడిగా పనిచేయాలని కోరుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు.

# ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును విస్తరించేందుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను రైతులకు తెలియజేస్తూ, అధిక విస్తీర్ణంలో సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న ఆయిల్ పామ్ పథకం ఈ సంవత్సరంతో ముగియనున్న నేపథ్యంలో, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.
మండలాల వారీగా ఆయిల్ పామ్ సాగు స్థితిగతులపై ఉద్యాన శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా సెరికల్చర్ రంగంలో ప్రగతి సాధించాలన్న దిశగా సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు.అలాగే ఈ సమావేశంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు, పంటల నమోదు, రైతు బీమా, పీఎం కిసాన్ లబ్ధిదారుల అంశాలపై కూడా సమీక్ష జరిగింది. అనంతరం ఉద్యాన శాఖ ద్వారా రూపొందించిన బుక్‌లెట్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, సెరికల్చర్ అధికారులు సంజీవరావు, వెంకన్నలతో పాటు మండల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులు పంపిణీ చేసిన గూడెం బుచ్చమ్మ

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

గూడెం బుచ్చమ్మ గారి సహకారంతో పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన గూడెం బుచ్చమ్మ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులను పంపిణీ చేశారు. శుక్రవారం గూడెం బుచ్చమ్మ సహకారంతో విద్యార్థులకు ఉచిత బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి పై చదువులు చదువుకొని భవిష్యత్తులో ఎదిగి, సమాజానికి ఉపయోగపడే విధంగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు సింగల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, యాదగిరి , శంకర్ గౌడ్ , శాంతన్న , పృథ్వీ , కళ్యాణ్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.







## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విచ్చేసే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మరింత శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. శుక్రవారం కాజీపేట మండలంలోని కడిపికొండలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా అవుట్ పేషంట్ రిజిష్టర్, మందుల నిల్వ గది, ల్యాబొరేటరీ, కార్యాలయం గది, ఇన్‌పేషంట్ వార్డు సహా పలు విభాగాలను పరిశీలించారు. ఇన్‌పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న ఓ మహిళను కలెక్టర్ పరామర్శించారు.
గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందే పరిస్థితిని గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల సంఖ్య, ఆశా కార్యకర్తల పర్యవేక్షణ, రెగ్యులర్ చెకప్ వివరాలు, ఓపీ నమోదుపై క్లారిటీ కోరారు. అలాగే, ఇఔషధి పోర్టల్‌లో మందుల అవసరాలు ఎలా నమోదు చేస్తున్నారన్న అంశాన్ని సమీక్షించారు.
కలెక్టర్ మాట్లాడుతూ, పీహెచ్సీ పరిధిలోని గర్భిణుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తల సమన్వయంతో మాతృశిశు ఆరోగ్యాన్ని మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు .ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అమానుషం!

దేశాలన్నీ పోటీపడి
బాంబుల తయారీ!
బంకర్ బష్టర్లు
బాహుబలి బాంబులు!

జనాన్ని చంపటానికి
కొత్తకొత్త బాంబులు!
మీవ్యాపారాలకు
హద్దుల్లేని మార్కెట్లు!

వ్యాపారాలకుఅక్కరలేని
సరిహద్దులు-యుద్ధాల
కెందుకు? ఆపండి మీ
ఆయుధాల వ్యాపారం!

పిల్లికి చెలగాటం
ఎలక్కి ప్రాణసంకటం!
ఇది అమానుషం!
జనాన్ని బ్రతకనివ్వండి!

**తమ్మినేని అక్కిరాజు**
**హైదరాబాద్**

# పెద్దమందడి లో బిజెపి మండల సంకల్ప సభ

- **వికాసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
- **వనపర్తి మాజీ జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**






కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఈసంక్షేమ కార్యక్రమాలను గ్రామాలలో ప్రజలకు వివరించాలని వనపర్తి మాజీ జడ్పీ చైర్మన్ లోపు నాథ్ రెడ్డి శుక్రవారం పెద్దమండడి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య అధ్యక్షతన మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించారు. ఈ సంకల్ప సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా వనపర్తి మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 11 ఏళ్లు కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఈ కార్యక్రమాలను రచ్చబండ , సంకల్ప సభల ద్వారా ప్రజలకు తెలియజేయాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ 420 హామీల వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ, బిజెపి మాజీ మండలాధ్యక్షుడు కావలి తిరుపతయ్య, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సి.యాదయ్య, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు రామ్ నరేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు విటల్ రెడ్డి, విష్ణువర్ధన్, బాలరాజు, కృష్ణయ్య, కిషన్ నాయక్, బాబన్న, స్వాతి బీజేపీ మండల ఉపాధ్యక్షులు, ఏర్పుల రాము, రవి, చిన్న గుంట రాము, జి.వెంకటేష్, మండల కార్యదర్శి రవి, యువమోర్చా మండల అధ్యక్షుడు రుక్మారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సరస్వతి, భూత్ అధ్యక్షులు యాదయ్య, హనుమంతు నాయక్, లాల్ సింగ్, పురుషోత్తం, అనిల్ యాదవ్, రామకృష్ణ, వెంకటాచారి, శివకుమార్, కావలి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




## మాస్టర్ మైండ్ డెక్కన్ 20 స్వచ్ఛంద సంస్థ సహకారం మరువలేనిది

- **పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేయడం అభినందనీయం**
- **రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

మాస్టర్ మైండ్ డెక్కన్ 20 స్వచ్ఛంద సంస్థ వారు చేస్తున్న సహకారం మరువలేనిదని పెద్దమందడి రైజింగ్ హ్యాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు అన్నారు.పెద్దమందడి మండల కేంద్రంలో..రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ వారి ఆధ్వర్యంలో పెద్దమందడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు హైదరాబాద్ మాస్టర్ మైండ్ డెక్కన్ 20' స్వచ్ఛంద సేవ సంస్థ వారి సహకారంతో పాఠశాల పిల్లలకు మరుగుదొడ్లు నిర్మించడం మరియు డైనింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ మైండ్ డెక్కన్ 20' వారు మరుగుదొడ్లను మరియు డైనింగ్ టేబుల్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు మాట్లాడుతూ.. మాస్టర్ మైండ్ సేవ సంస్థ వారు మా పాఠశాల అభివృద్ధికై, మా విద్యార్థుల భవిష్యత్తుకై ఎంతో కృషి చేస్తున్నారు వారు అందిస్తున్న ఈ సహకారం ఎప్పటికీ మర్చిపోలేనిది...
వారు ఇప్పటికీ పాఠశాల అధునాతన సాంకేతిక మార్పుకోసం దాదాపు 2,70,000/ ఖర్చు చేశారు. వారికి మా రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ తరపున మా విద్యార్థుల తరుపున మా కాలనీ ప్రజలందరి తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు...ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ డెక్కన్ 20 సేవ సంస్థ వారు... రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు మరియు శ్రీ బత్తుల చెన్న కేశవులు స్కూల్ హెడ్ మాస్టర్ గోవర్ధన్, టీచర్లు మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- **ప్రోటోకాల్ విరుద్ధంగా పాల్గొనడం సరైన పద్ధతి కాదు**
- **బాద్యులైన అధికారులపై పిర్యాదు చేస్తాను**
- **జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




నిన్న జనగామ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహిం చడం చాలా దురదృష్టకరం. ఎమ్మెల్యే లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో వేదికను నింపి అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం తీవ్రంగా నిరసిస్తున్నాని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే లేకుండా కార్యక్రమం నిర్వహించకూడదు.
ఒక నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఆ నియోజ కవర్గ ఎమ్మెల్యే లేకుండా జరగకూడదు. ప్రోటోకాల్ విరుద్ధంగా ఎంపీ వచ్చి చేయడం సరైన పద్ధతి కాదు. ఇందుకు కారణమైన అధికారులపై పిర్యాదు చేస్తాను. ఇందిరమ్మ ఇళ్ల గురించి అర్హులైన వారికి కాకుండా ఇల్లు ఉన్న వారికి అనర్హులకు ఇచ్చారని కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడ డాన్ని మీడియా మొత్తం చూపించింది. ఎంపీ అసభ్యంగా మాట్లాడిన వాఖ్యలను జనగామ ప్రజానీకం తీవ్రంగా ఖండిస్తుంది..
జనగామ నియోజకవర్గంలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చాలా అసభ్యం గా మాట్లాడుతూ ఒక ఎన్నికైన ప్రజాప్రతినిధిగా కాకుండా ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం లేని ఒక అవివేకిగా అహంకారంతో భూతులు మాట్లాడాడు. విమర్శ చేయడానికి ఏ జర్నలిస్ట్ మిత్రుడిని రాసి ఇవ్వ మని అంటే రాసి ఇస్తాడు. భాష తెలియదు భావం అంతకంటే తెలియదు. రాజకీయంగా భూతులు మాట్లాడడం తెలుసు. ఇటువంటి కాంగ్రెస్ నాయకులు మొన్న జరిగిన మిస్ ఇండియా పోటీల్లో కూడా ఇదే విధంగా ప్రవర్తన భాషతో కించ పరచడాన్ని ఆ పోటీలను అబాస్ పాలు చేయ డాన్ని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదు. మిస్ ఇండియా నిర్వ హణ అబాస్ పాలు కావడానికి ఇటువంటి కాంగ్రెస్ నాయకులే కారణం. ఆయన మాట్లాడిన వాఖ్యలను విన్న జనగామ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇటువంటి అతడిని ఎంపీగా ఎన్నుకున్నామా అని చింతి స్తోంది. సభ్య సమాజం తలదించుకుంటుంది. వారు మాట్లాడిన బూతు పంచాంగాన్ని జనగామ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా మహిళలు అందరూ మూకుమ్మడిగా తీవ్రంగా ఖండిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డుల గదిని పరిశీలించి, నిర్వహణ ప్రమాణాలపై అధికారులతో చర్చించారు.కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల కార్యకలాపాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలపై తహసీల్దార్ భావు సింగ్‌ను ప్రశ్నించారు. అనంతరం తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై, రెవెన్యూ సేవల పంపిణీ, ఫైలుల ప్రాసెసింగ్ వంటి అంశాలపై సమీక్ష జరిపారు.
అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ప్రణయ్ కుమార్, ఆర్ఐలు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## ఖిల్లా ఘనపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి

◆ బిఆర్ఎస్ మండల నాయకులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే ఖిల్లా ఘనపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారంగా శుక్రవారం ఖిల్లా ఘనపురం మండలంలోని మామిడిమాడ, పర్వతాపూర్ గ్రామాలలో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పర్యటించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సందర్భంగా గ్రామాలలోని బిఆర్ఎస్ నాయకులు ప్రజలతో కలిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చేతగాక కొన్ని పథకాలు అంతంత మాత్రమే చేస్తూ ఇచ్చిన హామీలు భాగంగా ఎన్నో పథకాలను ప్రారంభించి పూర్తి చేయకపోవడంతో కాంగ్రెస్ ను ఎండగట్టి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగినది . ఇట్టి సమావేశాలలో గ్రామంలోని ప్రజలందరూ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై నిప్పులు చేరుగుతున్నారు , ఎప్పుడు ఎలక్షన్ పెట్టిన మేము బిఆర్ఎస్ కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామాలలో ప్రజలు ముందుకు వస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి , మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య , సీనియర్ నాయకులు రంగారెడ్డి, రాజేందర్ రెడ్డి, భాస్కరాచారి , మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు గౌడ్, రవీందర్ గౌడ్, రాములు, నాగన్న, పరశురాం, పుల్లయ్య, పర్వతాపూర్ మాజీ సర్పంచ్ , సుదర్శనాచారి, భూమయ్య , గోపాల్, గోవర్ధన్ రెడ్డి, సురేందర్, పెద్ద మల్లారెడ్డి బాలస్వామి ప్రతాప్ రెడ్డి లోకయ్య సుధాకర్ రెడ్డి రామ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

◆ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు అన్నారు.ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు. శుక్రవారం రేవల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ రేవల్లి మండల నాయకులు బోర్ల సుబ్బయ్య మాదిగ, చెన్నారం శ్రీనివాసులు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఎప్పుడు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని

**టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ....**

మంద కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు.ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మంద కృష్ణ మాదిగ అందించారు. అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు,రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు.

ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతన్యమై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకం మై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాసయ్య మాదిగ ,మల్లేష్ మాదిగ, నరసింహ మాదిగ, కృష్ణయ్య మాదిగ, కుర్మయ్య మాదిగ, నరసింహ మాదిగ, శ్రీనివాసులు మాదిగ, రాములు మాదిగ, బాలస్వామి మాదిగ, కృష్ణయ్య మాదిగ ,రాముడు మాదిగ, మల్లేష్ మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

◆ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:





హైదరాబాద్‌లోని ఎల్‌బీ మైదానంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. "రాజ్యాంగ పరిరక్షణే మా పార్టీ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు.

"జై బాపు, జై భీమ్, జై రాజ్యాంగం" నినాదాల నడుమ జరిగిన ఈ సభలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రజలకు దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగం లేకుండా బలహీన వర్గాలకు హక్కులు ఉండవని, అందుకే దాన్ని కాపాడడం మనందరి బాధ్యతని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు యత్నిస్తున్న ఎన్డీయే కూటమిని అడ్డుకోవాలంటే కాంగ్రెస్ పోరాటమే మార్గమని ఆయన హితవు పలికారు.

ఈ సభకు ఖర్గే హాజరవడం, గ్రామ స్థాయి నాయకులతో నేరుగా మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే ఒక విశేష ఘట్టంగా నిలిచింది.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ

రైతులకు మూడున్నర నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, దేశంలోనే ఒక మైలురాయిగా నిలిచామన్నారు. రైతు భరోసా పథకంలో తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. బీమా హామీగా 2,180 కోట్లు, పంట నష్టాలకు 260 కోట్లు చెల్లించామన్నారు.

భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలులో ఉందని, వ్యవసాయ పంపులకు ఉచితంగా విద్యుత్ అందించేందుకు 17 వేల కోట్లు వెచ్చించామన్నారు.

పేద కుటుంబాలకు 500 రూపాయలకే వంటగ్యాస్ అందించేందుకు 648 కోట్లు, 51 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ కోసం 2,110 కోట్లు కేటాయించామని వివరించారు. మహిళలకు వచ్చే అయిదేళ్లలో వడ్డీ లేని లక్ష కోట్ల రూపాయల రుణాలిచ్చే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ గృహాలు, ఒక్కొక్కింటికి 5 లక్షల రూపాయల చొప్పున 22,500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామని తెలిపారు.

అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలుసేలా ప్రతి గడపకు, ప్రతి ఇంటికీ కార్యకర్తలు వెళ్లాలని, కాంగ్రెస్ పాలనలో జరిగే మేలును ప్రజలకు తెలియజేయాలన్నారు.

# వరద విపత్తుల నిర్వహణకు పూర్తిస్థాయి లో సన్నద్ధం...

◆ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:




వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి. అనుపమ, టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ అథారిటీ సమావేశం నిర్వహించారు.

గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని, మున్నేరు నదీ పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, తిరుమలాయపాలెం మండలంలో రాకాసితండా, అజ్మీరా తండలో 150 మందిని ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సంరక్షించాల్సి వచ్చిందని అన్నారు.

గత ఏడాది వరదలలో ఆరుగురు చనిపోయారని కలెక్టర్ తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఇంటికి 10 వేల రూపాయల చొప్పున సహాయం అందించిందని, భారీ ఎత్తున పశు సంపద కూడా నష్టం జరిగిందని అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు.

ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు.

విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఆస్కారం లేకుండా ముందుగానే ప్రజలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వరదల ఉధృతి ఆధారంగా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తూ, ఏ స్థాయిలో నీరు వస్తే ఏ ప్రాంతాల ప్రజలను తరలించాలో ఎస్.ఓ.పి. తయారు చేసుకున్నామని తెలిపారు.

ప్రజల నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు.

వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు.

వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారు.

ఖమ్మం జిల్లాలోని వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో వరద పరిస్థితులు, నీటి వనరుల నీటి నిల్వలు, మున్నేరు నది ప్రవాహం నిరంతరం మానిటరింగ్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. వరదల సమయంలో ప్రజలు సెల్ఫీ కోసం బయటకు రాకుండా అవగాహన కల్పిస్తున్నామని, విపత్తుల సంఘంలో సాధారణంగా కనిపించే పరిస్థితులు అన్ని నిమిషాల కాలంలో భయంకరంగా తయారు అవుతాయని అన్నారు.

వరదల తర్వాత సాధారణ పరిస్థితులను వేగవంతంగా పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. ఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు.

సమావేశంలో ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూ నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్ల కింద ఉండి మరణించకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.

వరదల సమయంలో పాఠ్య పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు తప్పనిసరిగా మళ్ళీ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించాలని అన్నారు. వరద బాధితులకు విద్యా సర్టిఫికెట్లతో పాటు రేషన్ కార్డ్, గ్యాస్ కార్డు వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విపత్తుల నష్టాల తగ్గింపునకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నాలాలు, నదీ ప్రవాహాల మార్గంలో ఏవైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. విపత్తుల వల్ల ఆర్థికంగా ఎంత నష్టం అవుతుందో అంచనా వేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే సమాచారం అందేలా చూడాలని అన్నారు. జూన్ 16న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారని అన్నారు. జిల్లాలో అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు.

ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడీక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూవరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ రైతులను సన్నద్ధం చేస్తున్నామని అన్నారు.

గత ఏడాది వరదల్లో దెబ్బతిన్న 66 విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించామని అన్నారు. చెరువు దగ్గర ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మళ్ళీ పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి కోల్పోయిన సర్టిఫికెట్లను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజాస్టర్ సర్వైవర్ గైడ్ ను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే నా బలం,నా బలగం

◆ ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖార్గే సమావేశానికి బయలుదేరిన వనపర్తి ఎమ్మెల్యే

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో కలిసి హైదరాబాదులో నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. శుక్రవారం హైదరాబాద్ లో మల్లికార్జున కార్గే అధ్యక్షతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. వనపర్తి పట్టణంలో జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే.వనపర్తి మండలానికి కేటాయించిన ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా గడిపారు. సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ..తన ప్రయాణాన్ని కొనసాగించారు.

## గిరిజన కోచింగ్ సెంటర్‌ను వేరేచోటికి తరలించాలి

◆ అధికారులకు వినతిపత్రం అందించిన గిరిజన విద్యార్థి సంఘాలు

హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:



బాలసముద్రంలో నిర్వహణలో ఉన్న గిరిజన శాఖ కోచింగ్ సెంటర్‌ను వేరే ప్రదేశానికి తరలించి, అక్కడ ఎస్టీ బాలుర హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని గిరిజన, విద్యార్థి సంఘాల నాయకులు కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ లింగాల శ్రీరాములుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ, హనుమకొండ నియోజకవర్గ పరిధిలో ఎస్టీ బాలుర వసతి గృహం లేకపోవడం వల్ల గిరిజన బాలికలు విద్యలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో హనుమకొండలో ఉన్న హాస్టల్‌ను వర్ధన్నపేట నియోజకవర్గంలోని అరెపల్లికి తరలించడంతో సమస్యలు తలెత్తినట్లు చెప్పారు. అశోకకాలనీ ప్రాంతంలో ఉన్న ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో కోచింగ్ సెంటర్ అభ్యర్థులను రాత్రి పంపడంతో అక్కడి విద్యార్థులకు సరిపడే వసతి లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. కొత్తగా వచ్చే విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం లేదని, కాలేజీ హాస్టల్లో నాలుగు గదులను కోచింగ్ అభ్యర్థులు ఉపయోగించడంతో మిగతా విద్యార్థులకు స్థలావకాశం లేకుండా పోతుందన్నారు.

గిరిజన కోచింగ్ సెంటర్‌ను భట్టుపల్లి లేదా చింతగట్టు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న గిరిజన భవనాల్లో నిర్వహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతిని అందజేస్తామని నాయకులు తెలిపారు. అలాగే హనుమకొండ నగరంలో ఎస్టీ (బి) హాస్టల్‌ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో గిరిజన శాఖ మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేను కలవనున్నట్టు తెలిపారు. బాలసముద్రం నుంచి కోచింగ్ సెంటర్ తరలించే వరకు దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్, గిరిజన సంఘం & బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి, సేవాలాల్ సేనా సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా సమ్మిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే. శ్రీనివాసరావు, ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
శనివారం-05- జూలై 2025


# అతలాకుతలమైన హిమాచల్..

- రూ.400 కోట్ల మేర నష్టం
- గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లు
- అనేకచోట్ల పూర్తిగా దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు
- రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ విరిగిపడిన కొండచరియలు



హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. అనేకచోట్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిరది. ఇక ఈ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ముందు జాగ్రత్తగా రహదారులను అధికారులు మూసివేశారు. వారం రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి 63 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 40 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 100 మందికిపైగా గాయపడ్డారు. వందలాది ఇళ్ళు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. సుమారు 500కిపైగా రోడ్లను అధికారులు మూసివేశారు. వర్షాల కారణంగా దాదాపు 500కిపైగా విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయడం లేదు. దీంతో పదివేల మంది ప్రజలు అంధకారంలోనే మగ్గుతున్నారు. నీటి సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడిరది. ఈ వర్షాలకు రూ.400 కోట్లకుపైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా వేసింది. అయితే, అంతకంటే ఎక్కువే నష్టం ఉంటుందని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా తెలిపారు.

మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జులై 5న సిమ్లా, సోలన్, సిర్మౌర్, జులై 6న ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కాంగ్రా, చంబా, మండి జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఈ మేరకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. ఏకాంత ప్రదేశాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇప్పటికే వర్షప్రభావం ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఐఎండీ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నదులు, వాగులు, కొండ ప్రదేశాలకు వెళ్లొద్దని సూచించారు.







# టిబెట్ విషయంలో భారత్‌కు చైనా గట్టి హెచ్చరిక

- అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టీకరణ
- దలైలామా వారసుడిపై భారత మంత్రి కీలక వ్యాఖ్యలతో వివాదం
- ఉత్తరాధికారిని నిర్ణయించేది దలైలామా ట్రస్టేనన్న భారత్
- వారసుడిని ఆమోదించే హక్కు తమదేనంటున్న చైనా

టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా విషయంలో భారత్, చైనాల మధ్య మరోమారు మాటల యుద్ధం మొదలైంది. టిబెట్ అంశాన్ని ఉపయోగించి తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీయవద్దని చైనా శుక్రవారం భారత్‌ను హెచ్చరించింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. భారత సీనియర్ మంత్రి కిరణ్ రిజిజు గురువారం చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించింది. టిబెటన్ బౌద్ధమతానికి తదుపరి ఆధ్యాత్మిక వారసుడిని గుర్తించే అధికారం కేవలం దలైలామాకు, ఆయన ఏర్పాటు చేసిన ట్రస్టుకు మాత్రమే ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు, దలైలామా ఉత్తరాధికారిని ఆమోదించే హక్కు తమకే ఉందన్న చైనా దీర్ఘకాల వాదనకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. సామ్రాజ్యవాద కాలం నుంచి వస్తున్న వారసత్వం ప్రకారం, తదుపరి దలైలామాను ఆమోదించే హక్కు తమకే ఉందని బీజింగ్ చాలాకాలంగా వాదిస్తోంది. ఈ క్రమంలో, కేంద్రమంత్రి వ్యాఖ్యలపై చైనా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

# విజయ్‌ని సీఎం అభ్యర్థిగా ఎంపిక చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ

- తమ పార్టీదే గెలుపంటూ పార్టీ నేతల ధీమా
- ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్న విజయ్

తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడిరచింది. ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఇది చాలా సీరియస్ వ్యవహారమని ఆయన అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.



# ఇన్‌స్టాగ్రామ్ లో మోసం

- తంత్ర్య విద్యతో అన్ని సమస్యలను తీర్చుతామని ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రచారం
- 18 లక్షలు కోల్పోయిన అమ్మాయి



**జైపూర్:** ఎంబీఏ చదువుకుని చెన్నై కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ఓ మహిళను ముగ్గురు వ్యక్తులు ఇన్‌స్టాగ్రామ్ లో మోసం చేశారు. ఆ ముగ్గుర్నీ మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో పట్టుకున్నారు. మంచి భవిష్యత్తు కల్పిస్తామని, పెళ్లి జరిపిస్తామని చెప్పి ఆ వ్యక్తులు అమ్మాయిని మోసం చేశారు. శ్రీగంగానగర్ పోలీసులు ఆ మోసగాళ్లను అరెస్టు చేశారు. నిందితులను వాసుదేవ్ శాస్త్రి అలియాస్ మనీశ్ కుమార్, అంకిత్ అలియాస్ రుద్ర శర్మ, ప్రమోద్ భార్గవ అలియాస్ బిట్టుగా గుర్తించారు. నరేశ్ అలియాస్ నరేంద్ర ఆచార్య ఈ గ్యాంగ్‌కు మైస్టర్‌మైండ్‌గా వ్యవహరించాడు. సమస్యలను పరిష్కరిస్తామని, ప్రత్యేక పూజలు చేస్తామని, తంత్ర్య విద్యతో అన్ని సమస్యలను తీర్చుతామని ఆచార్య తన ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రచారం చేస్తుంటాడు. ఎంబీఏ చదువుకున్న 24 ఏళ్ల గరిమ జోషి నుంచి అతను డబ్బులు వసూల్ చేశాడు. సుమారు 18 లక్షల వరకు తన వద్ద నుంచి కాజేసినట్లు వసుదేవ్, గౌతం శాస్త్రి, నరేంద్ర ఆచార్య, మనీశ్‌పై గరిమ ఫిర్యాదు చేసింది. 2024 అక్టోబర్‌లో శ్రీగంగానగర్‌కు విజిట్ చేశానని, వసుదేవ్ రీల్ చూసి, మొబైల్‌లో మాట్లాడనని, పెళ్లి గురించి, కెరీర్ గురించి చర్చినట్లు చెప్పింది. సమస్యలు తీర్చేందుకు పూజ చేయాలని సూచించాడని, అలాంటి సమస్యలను పరిష్కరించేందుకు తాను సిద్ధి సాధించినట్లు చెప్పాడని పేర్కొన్నది. 2024, అక్టోబర్ 6వ తేదీన శాస్త్రి 60 వేల తీసుకున్నాడని, ఆ తర్వాత పూజ మధ్యలో వదిలేస్తే ఇంట్లో ఎవరైనా చస్తారని బెదిరించాడని చెప్పిందామె. గౌతమ్ శాస్త్రి, నరేంద్ర ఆచార్య, మనీశ్‌లతో ఫోన్‌లో మాట్లాడేలా చేశాడని, వేర్వేరు దిక్కుల్లో కూర్చుని పూజలు చేస్తామని వాళ్లు చెప్పినట్లు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఆన్‌లైన్‌లో వేర్వేరు యూపీఐ ఐడీల ద్వారా ఆ ముగ్గురు సుమారు 15.48 లక్షలు దొచుకున్నారని జోషి తెలిపింది. 2025, ఫిబ్రవరి ఆరో తేదీ వరకు ఆ డబ్బులు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నది. కెరీర్ విషయంలో కానీ, పెళ్లి విషయంలో కానీ ఎటువంటి ఫలితం రాలేదని, అప్పుడు డబ్బులు వాపస్ ఇవ్వాలని అడిగినట్లు ఆమె చెప్పింది. దీంతో వాళ్లు బెదిరింపులకు పాల్పడినట్లు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఇన్‌స్టాలో పరిచయమైన వ్యక్తులు ఫేక్ బాబాలు అని గరిమ తెలుసుకున్నది. క్లయింట్లను బెదిరిస్తూ డబ్బులు వసూల్ చేస్తున్నట్లు ఆరోపించింది. శ్రీగంగానగర్ పోలీసులకు ఆమె పోస్టు ద్వారా ఫిర్యాదు చేసింది. దాన్ని దర్యాప్తు చేపట్టారు. అనుమానిత వ్యక్తుల బ్యాంక్ అకౌంట్లలోకి డబ్బును డిపాజిట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆన్‌లైన్ ట్రాన్‌జాక్షన్స్ ద్వారా ధ్రువీకరించారు. గరిమ కేసు రిజిస్టర్ చేసిన విషయాన్ని తెలుసుకున్న ముగ్గురు పరారీ అయ్యారు.




# కేంద్రం సంచలన నిర్ణయం

- కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ
- దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే జేలుకే..

ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందట. దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.


# బ్యాంక్ ఆఫ్ బరోడాలో భారీగా కొలువులకు నోటిఫికేషన్




బ్యాంక్ ఆఫ్ బరోడా.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న బ్రాంచుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 2,500 పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో గుజరాత్ రాష్ట్రంలో 1160 పోస్టులు, కర్ణాటక రాష్ట్రంలో 450 పోస్టులు, మహారాష్ట్ర రాష్ట్రంలో 485 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక్క అభ్యర్థి ఒక రాష్ట్రానికి మాత్రమే దరఖాస్తు చేయవల్సి ఉంటుంది. డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదేని గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. సీఏ, కాస్ట్ అకౌంటెంట్, ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ డిగ్రీలు చేసిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే దరఖాస్తుదారులకు కమర్షియల్ బ్యాంక్ లేదా రిజినల్ రూరల్ బ్యాంకులో కనీసం ఏడాదిపాటు బ్యాంకింగ్ అనుభవం ఉండాలి. అలాగే అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా జులై 1, 2025 నాటికి 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు ఐదేళ్లు, ఓబీసీ కేటగిరీకి 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ కేటగిరీకి 15 ఏళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. దరఖాస్తుదారుల కనీస సిబిల్ స్కోరు తప్పనిసరిగా 680 వరకు ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తులు జులై 4 నుంచి ప్రారంభమవుతాయి. దరఖాస్తు, ఫీజు చెల్లింపులను జులై 24, 2025వ తేదీ వరకు స్వీకరిస్తారు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.850, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, ఈఎస్ఎం, మహిళా అభ్యర్థులు రూ.175 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ రాత పరీక్ష, సైకోమెట్రిక్ టెస్ట్, లాంగ్వేజ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.48,480 నుంచి రూ.85,920వరకు జీతంతోపాటు ఇతర అలవెన్సులు చెల్లిస్తారు.

# ఈ నెల 21 నుంచి రాజ్యసభ ప్రారంభం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా జూలై 21 నుంచి రాజ్యసభ 268వ సెషన్ ప్రారంభం కానుంది. శుక్రవారం అధికారిక పార్లమెంటరీ బులెటిన్‌లో ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఈ మేరకు సభ్యులకు సమాచారం పంపించారు. రాజ్యసభ షెడ్యూల్, బిజినెస్ దేస్‌కు సంబంధించిన వివరాలను సభ్యులకు తెలియజేశారు. జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు రాజ్యసభ సెషన్ కొనసాగనుంది. అయితే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకుల కోసం సభను ఆగస్టు 12న వాయిదా వేయనున్నారు. ఆగస్టు 18న సెషన్ పునఃప్రారంభం కానుంది. ఎప్పటిలాగే ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సభా కార్యకలాపాలు కొనసాగనున్నాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి**

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**



స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవితం నేటి తరానికి ఆదర్శమని హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా నిర్వహించిన నివాళి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన తొలి అమరుడని, అతని త్యాగం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని అన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆయన పోరాటం గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, బీసీ సంఘ నాయకులు ఏ. శ్రీనివాస్ యాదవ్, బి. శ్యామ్ యాదవ్, పి. రమేష్, బిక్షపతి, కె. ప్రకాష్, నరసింహులు, అంకయ్య, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య జయంతి వేడుకలు

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్‌గా సేవలందించిన కొణిజేటి రోశయ్య జయంతి శుక్రవారం జిల్లా యంత్రాంగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, కె. రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు.
జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య ఆశయాల సాధనకు గొల్లకురుమలు ఐక్య పోరాటాలు చేయాలి

**జీఎంపీఎస్ జిల్లా నాయకులు**

**జనగామ, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్)జనగామ జిల్లా కమిటీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు.
జిల్లా అధ్యక్షుడు మోటె దేవేందర్ మాట్లాడుతూ, నైజాం పరిపాలన వ్యతిరేకంగా పోరాడి, విసునూర్ తుపాకీ కాల్పుల్లో ప్రాణాలు అర్పించిన తొలి అమరుడిగా దొడ్డి కొమరయ్య తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని గుర్తుచేశారు. 1946 జూలై 4న నైజాం అల్లరి మూకలు విసునూర్ గ్రామంపై దాడి చేసిన సమయంలో, ప్రజలంతా ఏకమై విప్లవ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు.
దొడ్డి కొమరయ్య వీర మరణంతో తెలంగాణ సాయుధ పోరాటం మరింత ఉధృతమైందని, విద్యార్థుల సహా అనేకమంది యువకులు ఆయుధాలదీనంగా ఉద్యమంలో చేరారని వివరించారు. ప్రజలు తమ హక్కుల కోసం రజాకర్లను ఎదుర్కొంటూ పోరాటపథంలో నిలిచారని చెప్పారు.
ఇప్పటికీ దొడ్డి కొమరయ్య ఆశయాలు పూర్తిగా నెరవేరలేదని, ఇవి సాధించాలంటే జిల్లాలోని గొల్లకురుమలు ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. “మన జనాభా ప్రతిపత్తి మేరకు చట్టసభల్లో మన ప్రతినిధులు ఉండేలా పోరాడాలి. ప్రభుత్వాల పైన ఒత్తిడి తెచ్చేలా ఐక్యతతో ఉద్యమాలు జరపాలి,” అని మోటె దేవేందర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా వెంకటయ్య, జనగామ టౌన్ అధ్యక్షుడు ఉలిగిల్ల చంద్రయ్య, దేవరుప్పుల మండల అధ్యక్షుడు బుమాండ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...

**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జలగంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి



ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు, ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు.
గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు.
వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ్ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచ విజయాల పరంపరలో మరో ముందడుగు...

- **చింతకాని, బోనకల్ మండలాల్లో ఎదురులేని విద్యాసంస్థగా శ్రీ గ్లోబల్ హైస్కూల్....**
- **బాసర ట్రిపుల్ ఐటీలో ( ఆర్జీయూకేటీ ) సాధించిన సీట్లలో మరో మా ఆణిముత్యం.....**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



చింతకాని మండలంలో ఉన్నటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో చదువుతున్నటువంటి ఎం.డి సోహెల్ 202526 విద్యా సంవత్సరం ప్రవేశం కోసం జరిగినటువంటి ట్రిపుల్ ఐటీ క్యాంపస్ జాబితాలో సీటును కైవసం చేసుకోవడం జరిగింది. ట్రిపుల్ ఐటీ ప్రవేశాల కోసం ఈసారి 1500 సీట్లతో పాటు ఈ ఏడాది కొత్తగా మహబూబ్నగర్ లో ఏర్పాటు చేసిన క్యాంపస్ తో సహా మొత్తం 1680 సీట్లగాను 20, 258 దరఖాస్తులు రాగా అందులో మన విద్యార్థి కూడా ఒక సీటును సాధించడం జరిగింది. మన విద్యాసంస్థకే గర్వకారణంగా ఇంతటి ఘనవిజయాన్ని సాధించి పెట్టినటువంటి ఎం.డి సోహెల్ ను శ్రీ గ్లోబల్ హై స్కూల్ మేనేజ్మెంట్ అయిన టువంటి ఇనుకుల్ల దివాకర్ రెడ్డి ,వాహిని మేడం, సుధాకర్ రెడ్డి , తిరుపతిరెడ్డి ,మరియు పాఠశాల ప్రిన్సిపల్ రామారావు , వైస్ ప్రిన్సిపల్ చాపల మడుగు తిరుపతిరావు, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా 2025 26 సంవత్సరం గాను చింతకాని, బోనకల్ మండలం లో ఉన్నటువంటి స్కూల్స్ లలో కూడా అత్యధికమైన మార్కులు పదో తరగతిలో సాధించడం జరిగింది. ఇంతటి విజయానికి కారకమైనటువంటి తల్లిదండ్రులకు ప్రత్యేకమైన అభినందనలు మేనేజ్మెంట్ వారు తెలియజేయడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కూడా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.







# పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా భూక్య వెంకట్ రామ్ బాధ్యతలు స్వీకరణ

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**


వరంగల్ జిల్లా న్యాయవ్యవస్థలో ప్రభుత్వ పరంగా ఇద్దరు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం గురువారం అధికారికంగా బాధ్యతలు అప్పగించింది. ఇందులో భాగంగా మొదటి అదనపు జిల్లా కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా భూక్య వెంకట్ రామ్ నియమితులయ్యారు. ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రామ్ 1988లో ఉమ్మడి రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదయ్యారు. ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో న్యాయ సేవలందిస్తూ, లంబాడ సమాజానికి చెందిన యువకుడిగా పలు కేసుల్లో ప్రజల పక్షాన వాదించి పేరు సంపాదించుకున్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శి లావుడియా సిద్ధు నాయక్, పోరిక్ సమ్మయ్య నాయక్, బిక్షపతి న్యాయవాది, లావుడియా రాజు నాయక్, ఇతర బంజారా సంఘాల నాయకులు, న్యాయవాదులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పదవిలో భూక్య వెంకట్ రామ్ మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు సమాచారం.అనుభవం, సేవా దృక్పథం ఉన్న న్యాయవాదికి ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని గిరిజన న్యాయవాదులు అభినందించారు.

# నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**







శుక్రవారం ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు (స్పైసెస్), పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, పి. స్వాతి, శ్రీషిక, సిహెచ్. లోకేష్, శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పైసెస్, ఎన్టీఆర్ సర్కిల్ లో గల జీ.పి. రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్, పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంటగది అపరిశుభ్రంగా ఉండడం, రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు 2 వేల రూపాయల విలువ కలిగిన 8 లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్, సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు, షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో గల పిఎస్కే ఫుడ్స్ అండ్ స్పైసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్, వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి
లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ , బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు.
ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు.
వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు, చాక్లెట్లు నిల్వ ఉంచడం, తయారీ, ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ ప్లే చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది.
ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం, ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్, గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్, మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కలం కాదు అది...కాగడా..!




కలం కాదు అది వెలిగే కాగడా...
గర్జించే ప్రళయగళం ఆయన శ్వాస...
గర్వించే కొండంత
గుండె ధైర్యం...అంబేద్కర్ సొంతం..!

ఆత్మ విశ్వాసం...ఆత్మ బలం...
ఆత్మ గౌరవం...ఆత్మాభిమానం...
ఆర్జించడం...అనుభవించడం...
హక్కులకోసం...అవిశ్రాంత పోరు..
అంబేద్కర్ జీవిత ఆశయాలు...!

గన్నుతో కాదు...పెన్నుతో
ప్రశ్నించడం నేర్పినవాడు...
బెదిరింపుల చెరసాలలోనూ
వెనకడుగు వేయని "చిరుతపులి"..!

నిత్యం ఉద్యమంగా
ఉదయించినవాడు...
సత్యబోధనగా మారినవాడు...
సమరానికి సైఅనే బహుజనులను
బాహుబలులుగా మార్చినవాడు...
కట్టుబాట్లపై మూఢత్వంపై
కలంకత్తిని
విసిరిన..."మహాయోధుడు"..!

"అంటరానితనాన్ని"
"చట్టంఅగ్నికి ఆహుతిచేసిన
"కులమనే విషవృక్షాన్ని"
"కూకటి వేళ్లతో సహా
"పెకలించాలని" కలలుగన్న
"విప్లవ వీరుడు...ఉద్యమకారుడు"..!

ఆయన కల...రాజ్యాంగ రచన
ఆయన ఆశ...రాజ్యాధికార సాధన..!
అక్షరం ఆయన...అణ్వాయుధం...
కలం ఆయన...చేతిలో వెలిగే కాగడా..!

ఆత్మవిశ్వాసం...ఆయనకు ఆక్సిజన్...
ఆత్మగౌరవం......ఆయన రక్షణ
కవచం...
సమసమాజం...ఆయన సిద్ధాంతం...
నవభారత నిర్మాణం...ఆయన
ధ్యేయం..!

ఆయన ఎవరు...? ఇంకెవరు..?

జ్ఞాన జ్వాలలతో
భగభగ...మండే సూర్యుడు...
నింగిలో ధగధగ...మెరిసే నక్షత్రం...
తరతరాల అవమానాల అగ్నికి
దహించుకుపోయిన దళితులకు
దారి చూపిన...ఓ దీపస్థంభం...
వెలుగులు పంచిన...ఓ కాంతికిరణం...!

అణగారిన వారికి...ఆత్మ బంధువు...
తాడితులకు....చైతన్య గీతం...
పీడితులకు......శాంతికపోతం...
బహుజనులకు...వెయ్యేనుగుల బలం..!

స్ఫూర్తి ప్రదాత...
రాజ్యాంగ నిర్మాత...
భారతరత్న...బోధిసత్వ...
అందరివాడు...ఆరనిజ్యోతి...
అమరజీవి డా.బాబాసాహెబ్
అంబేద్కర్.



రచన:
కవిరత్న
సాహిత్యధీర
సహస్రకవిభూషణ్
పోలయ్య కూకట్లపల్లి,
అత్తాపూర్, హైదరాబాద్







# యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకోం

**విద్యార్థి సంఘాల హెచ్చరిక**

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:** కాకతీయ యూనివర్సిటీ భూముల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి పాలకమండలి ఆమోదం తెలిపిన నేపథ్యంలో విద్యార్థి సంఘాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మతో శవయాత్ర ర్యాలీ నిర్వహించి, పరిపాలన భవనం ముందు దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,బిఆర్ఎస్వి,ఏఐఎఫ్డిఎస్,
పిడిఎస్యూ,ఎస్ఎస్యూ,డీఎస్ఏ,ఏఐడిఎస్ఒ వంటి ప్రధాన విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం నుండి పరిపాలన భవనం వరకు దిష్టిబొమ్మ శవయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, పీడీఎస్యు జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ కుమార్, ఎస్ఎస్యూ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, ఎఐడిఎస్ఓ నాయకుడు రాజేష్ తదితరులు మాట్లాడుతూ.."యూనివర్సిటీకి చెందిన 15 ఎకరాల భూమిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఏకపక్షంగా ఆమోదం తెలపడం తగదు. ఎవరి అనుమతి లేకుండానే తీసుకున్న ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. గతంలో యూనివర్సిటీ భూములను కొందరు కబ్జా చేసినా చర్యలు తీసుకోలేదు. పోలీస్ స్టేషన్ పక్కనే సీఆర్పీఎఫ్ విభాగం దాదాపు 10 ఎకరాలు ఆక్రమించుకుంది. ఈ నేపథ్యంలో మళ్లీ ఇప్పుడు కొత్తగా భూములను కేటాయించాలనుకోవడం విద్యార్థుల అభ్యంతరానికి గురవుతోంది." తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందించాలని, యూనివర్సిటీ భూములపై ప్రభుత్వ ముద్ర పడేలా చేయబోమని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ను యూనివర్సిటీ వెలుపల నిర్మించాలనే డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే, వైస్ చాన్స్లర్, పాలకమండలి సభ్యులు తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నామని స్పష్టం చేస్తూ, ఇది కొనసాగితే యూనివర్సిటీ స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ కేయూ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, అలాగే గణేష్, సావిత్రి, పవన్ కుమార్, సందీప్, అజయ్, ప్రదీప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు 30 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఎఫ్ టి సి -II ఖమ్మం, న్యాయమూర్తి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారి పై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్నిచెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఐ ఆర్ఎస్ ఏ డి వాదించారు. విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ ఎం.రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.



## సుమన్ టీవీ – డిజిటల్ మీడియా చరిత్రలో మానవతా పుట

**ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి బహుమతి – సుమన్ టీవీ వేసిన మానవతా చిహ్నం**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:** డిజిటల్ మీడియా అనే వేగవంతమైన, నిత్యం మారిపోతున్న రంగంలో ఒక సంస్థ, పదేళ్ల నిరంతర విజయాన్ని సాధించడం గొప్ప విషయం. కానీ, అదే సంస్థ తన విజయాన్ని ఉద్యోగుల హితంపై కేంద్రీకరించి జరుపుకుంటే, అది అపూర్వ ఘట్టం. అలాంటి అరుదైన ఘట్టాన్ని సుమన్ టీవీ నెలకొల్పింది. ఒక సాధారణ వార్షికోత్సవం వేడుక కాదు ఇది. ఉద్యోగులకు 'ఇల్లు' అనే కలను నిజం చేయడం ద్వారా సంస్థ తన హృదయాన్ని చూపింది. ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు డబుల్ బెడ్రూమ్ ఫ్లాట్లు బహుకరించడం విన్నప్పుడే ఆశ్చర్యంగా ఉంది. రిపోర్టర్లు, ఎడిటర్లు, కెమెరామెన్, డ్రైవర్లు, ఆఫీస్ సహాయకులు అందరికీ ఈ గౌరవం దక్కింది. ఇది ఉద్యోగ హోదాతో సంబంధం లేకుండా, వారి సేవలకు గుర్తింపుగా ఇచ్చిన మానవతా బహుమతి. సుమన్ టీవీ చైర్మన్ సుమన్ చేసిన ప్రకటన – "మేము మానవ సంబంధాలను ముఖ్యం చేసుకుంటాం" అనే మాటలు – నేటి లాభాపేక్ష ప్రపంచంలో ఒక అరుదైన ప్రకటన. ఉద్యోగుల మనసుల్లో స్థిరంగా నిలిచిపోయే విధంగా, వారి కుటుంబాలకు కూడా జీవన స్థిరత ఇచ్చే ఈ చర్య, మీడియా రంగానికే కాదు, అన్ని రంగాల యాజమాన్యాలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది.

ఈ చర్యతో, సుమన్ టీవీ తాను మాత్రమే ఎదగక, తనతో కలిసి నడిచే వారిని కూడా ఎదిగించే ప్రయత్నం చేస్తోంది. ఇది కార్పొరేట్ సంస్కృతి కంటే గొప్పగా, 'కుటుంబ' భావనను ప్రతిబింబించే పద్ధతి. దీని వెనుక ఉన్న నైతిక విలువలు, భవిష్యత్ సంస్థలకూ దిశా నిర్దేశకంగా నిలుస్తాయి. జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు అందరూ చేసిన ప్రశంసలు అర్థవంతమైనవే. ఇది కేవలం ఒక మీడియా సంస్థ విజయగాథ కాదు. ఇది నేటి సమాజానికి ఒక ప్రేరణ. ఉద్యోగిని ఉద్యోగిగా కాక, ఒక మనిషిగా చూసే మనసు ఉన్న ప్రతీ యాజమాన్యం, ఈ కథనాన్ని ఒక సందేశంగా తీసుకోవాలి.







# ఎల్కుర్తి శివారులో సైనిక్ పాఠశాల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి

- పేద విద్యార్థుల బకాయి ఫీజులను విడుదల చేయాలి
- విద్యాశాఖకు వెంటనే మంత్రి నియమించాలి

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** మండల కేంద్రంలో శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ధర్మసాగర్ మూడవ మండల మహాసభ బీ. హేమంత్ అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి శివారులోని భూ సర్వే నెంబర్ 160లో సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చి, 50 ఎకరాల భూమిని రెవెన్యూ శాఖ సర్వే చేసి మంజూరు చేసిందని తెలిపారు. అయితే, ప్రభుత్వం మారిన తర్వాత కొత్త ప్రభుత్వం పాత ప్రతిపాదనను రద్దు చేసి, సైనిక పాఠశాలను సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోకి తరలించేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. దీనిపై తక్షణమే స్పందించి శాసనసభ సభ్యుడు కడియం శ్రీహరి చొరవ తీసుకుని ధర్మసాగర్ మండలంలోనే సైనిక పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. లేదంటే ఆయన ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

అలాగే వర్షాకాలం నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు తడిసిపోతున్నారని, కిటికీలకు తలనెత్తులు లేవని, గోడలు శిథిలావస్థలో ఉన్నాయని, వర్షపు నీరు గదుల్లోకి వస్తోందని తెలిపారు. వసతి గృహాల్లో కొత్త భవనాలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అలాగే, పెండింగులో ఉన్న పేద విద్యార్థుల బకాయి ఫీజులు, వేతన సహాయం విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సహాయ సిబ్బందిని నియమించాలని, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వర్షాకాలంలో పాఠశాలల పరిసరాలు శుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు, పాములు, ఈగలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అదే విధంగా, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజులను నియంత్రించే నిబంధనలు పటిష్ఠంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రైవేటు సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని, తద్వారా సామాన్య విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. తగిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు, మండల కార్యదర్శి శ్రీపతి వినయ్, నాయకులు వై. రితీష్, ఎం. ఈశ్వర్, చింతల సాత్విక్, అక్కిరెడ్డి సంతోష్, కొల్లు అభినయ్, దేవులపల్లి విశాల్, ఎండి. మహేష్, కంచె అజయ్, జోగు సాహిత్, తాళ్లపల్లి అరవింద్, సుంకరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో "బాల్య వివాహాలు నిరోధక చట్టం – అవగాహన" అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి క్షమాదేశ్ పాండే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జడ్జి దేశ్ పాండే మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండకముందు అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండకముందు అబ్బాయికి పెళ్లి చేయడం బాల్య వివాహంగా పరిగణించబడుతుందన్నారు. బాల్యవివాహాల వల్ల శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదురవుతాయనీ, సమాజ అభివృద్ధికి ఈ వివాహాల నిరోధం అత్యవసరమని సూచించారు. ప్రజల్లో తగిన అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తదనంతరం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన ఉపాధ్యాయులు, స్వయం సహాయక బృందాల సభ్యుల కోసం ప్రత్యేక విద్యా కార్యాశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులను పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అలాగే "అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ" కార్యక్రమం ద్వారా అక్షరాస్యత పెంపు దిశగా చేపడుతున్న కార్యక్రమాలపై అనిల్, జేవియర్లు విషయ నిపుణులుగా దిశానిర్దేశం చేశారు.




# ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** పాఠశాల విద్యార్థుల నమోదును ఆన్లైన్లో ముఖ గుర్తింపు వ్యవస్థ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ఎఫ్ఆర్ఎస్)ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని తరగతులను పరిశీలించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల సంఖ్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చారా అని ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా విద్యార్థులతో మధ్యాహ్న భోజనం గురించి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ విధానంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఎంఈఓ మనోజ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక







# టీంఇండియా పాత రికార్డులను తిరగరాస్తుందా ?


భారత జట్టు ఇంగ్లాండ్‌లో తమ అత్యధిక టెస్ట్ స్కోరు రికార్డును బద్దలు కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎడ్జ్‌బాస్టన్‌లో శుభమాన్ గిల్ డబుల్ సెంచరీతో రాణించాడు. 269పరుగులు సాధించి సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. టీమిండియా 600 పరుగుల మార్కును దాటింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో రెండో టెస్ట్ మ్యాచ్ బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు రెండో రోజు గురువారం టీ టైంకు 550 పరుగుల మార్కును చేరుకుంది. భారత జట్టు ఈ ఇన్నింగ్స్‌లో 600 పరుగుల మార్కును కూడా దాటే అవకాశం కనిపిస్తుంది. టీమిండియా ఇంగ్లాండ్‌లో కేవలం మూడుసార్లు మాత్రమే 600 పరుగుల మార్కును దాటింది. భారత జట్టు ఇంగ్లాండ్‌లో తమ అత్యధిక స్కోరును 2007లో ఓవల్ మైదానంలో నమోదు చేసింది. భారత జట్టు 2007లో ఓవల్ మైదానంలో ఇంగ్లాండ్‌లో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఆ మ్యాచ్‌లో భారత జట్టు 664 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు తరపున దినేష్ కార్తీక్, రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్, ఎంఎస్ ధోని అద్భుతమైన హాఫ్ సెంచరీలు సాధించారు. ఇక అనిల్ కుంబ్లే ఈ మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. దీని కారణంగానే భారత్ ఇంత పెద్ద స్కోరును నమోదు చేయగలిగింది. ఇంగ్లాండ్‌లో భారత్ సాధించిన రెండో అత్యధిక స్కోరు లీడ్స్ మైదానంలో 628 పరుగులు. ఇక మూడో అత్యధిక స్కోరు ఓవల్ మైదానంలోనే 606 పరుగులు చేసింది టీంఇండియా. ఎడ్జ్‌బాస్టన్‌లో చరిత్ర సృష్టిస్తుందా? భారత జట్టు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు టీ సమయానికి ఏడు వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసింది. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో చరిత్ర సృష్టించే అవకాశం టీం ఇండియాకు ఉంది. భారత జట్టు మరో 101 పరుగులు చేయగలిగితే, ఇంగ్లాండ్‌లో తమ అత్యధిక స్కోరు రికార్డును బద్దలు కొట్టవచ్చు. ప్రస్తుతం భారత జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ 269 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రికార్డును బద్దలు కొట్టడం భారత జట్టుకు ఒక పెద్ద మైలురాయి అవుతుంది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టుపై టీమ్‌ఇండియా పట్టు బిగిస్తున్నది. దిగ్గజాల నిష్క్రమణ వేళ ఈ సిరీస్‌కు ముందు టెస్టు సారథ్య పగ్గాలు అందుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (387 బంతుల్లో 269, 30 ఫోర్లు, 3 సిక్సర్లు) తన కెరీర్‌లో తొలి ద్విశతకంతో చెలరేగాడు. తొలి రోజు జోరును కొనసాగిస్తూ బర్మింగ్‌హమ్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో రికార్డుల దుమ్ము దులిపాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టుపై టీమ్‌ఇండియా పట్టు బిగిస్తున్నది. దిగ్గజాల నిష్క్రమణ వేళ ఈ సిరీస్‌కు ముందు టెస్టు సారథ్య పగ్గాలు అందుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (387 బంతుల్లో 269, 30 ఫోర్లు, 3 సిక్సర్లు) తన కెరీర్‌లో తొలి ద్విశతకంతో చెలరేగాడు. తొలి రోజు జోరును కొనసాగిస్తూ బర్మింగ్‌హమ్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో రికార్డుల దుమ్ము దులిపాడు. గతంలో ఇంగ్లండ్‌లో ఆ దేశంతో ఆడుతూ పెద్దగా ఆకట్టుకోని గిల్.. సారథిగా మాత్రం మూడో ఇన్నింగ్స్‌లోనే డబుల్ సెంచరీతో చెలరేగడంతో మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరుగుల రికార్డు స్కోరు చేసింది. గిల్‌కు తోడు రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) రాణించారు. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. రెండో టెస్టుకు బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్ దీప్ (2/36), హైదరాబాదీ పేసర్ సిరాజ్ (1/21) ఆతిథ్య జట్టును ఆరంభంలోనే దెబ్బకొట్టారు. మూడో రోజు ఉదయం సెషన్‌లో భారత బౌలర్లు ఇదే జోరును కొనసాగిస్తే మ్యాచ్ భారత్ చేతిలోకొచ్చినట్టే!

**జోరు కొనసాగిస్తూ..**

ఓవర్ నైట్ స్కోరు 310/5తో రెండో రోజును ఆరంభించిన భారత్.. తొలి సెషన్‌లో జోరు కొనసాగించింది. గిల్, జడేజా తొలి రోజు జోరును కొనసాగిస్తూ మొదటి సెషన్‌లో 4 రన్‌రేట్‌కు తగ్గకుండా ఆడారు. వోక్స్ ఓవర్లో సింగిల్‌తో జడ్డూ టెస్టుల్లో 23వ అర్ధ శతకం పూర్తిచేశాడు. స్టోక్స్ బౌలింగ్‌లో అతడు రెండు బౌండరీలు బాదగా.. కార్స్ ఓవర్లో గిల్ సైతం బ్యాక్ టు బ్యాక్ ఫోర్లతో అలరించాడు. డ్రింక్స్ విరామం తర్వాత బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన గిల్.. టెస్టులలో తొలిసారిగా 150 పరుగుల మార్కును అందుకున్నాడు. అతడే వేసిన మరుసటి ఓవర్లో ముందుకొచ్చి సిక్సర్ కొట్టిన జడ్డూ.. శతకం దిశగా సాగాడు. కానీ తర్వాతి ఓవర్లో టంగ్ వేసిన బంపర్‌ను అడ్డుకోబోయి వికెట్ కీపర్ స్మిత్ చేతికి చిక్కడంతో అతడి ఇన్నింగ్స్ ముగిసింది. జడ్డూగిల్ ఆరో వికెట్‌కు రికార్డు స్థాయిలో 203 రన్స్ జోడిరచడం విశేషం.

**సారథి 'డబుల్' కేక**

భోజన విరామం తర్వాత గిల్.. స్కోరుబోర్డును ముందుకు నడిపించగా సుందర్ అతడికి చక్కటి సహకారం అందించాడు. గిల్‌ను ఇరకాటంలో పెట్టడానికి స్టోక్స్.. నిరాటంకంగా బషీర్‌కు బంతినిచ్చినా అతడు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. టంగ్ బౌలింగ్‌లో రెండు బౌండరీలతో గిల్ ద్విశతకానికి చేరువయ్యాడు. అతడే వేసిన 122వ ఓవర్లో తొలి బంతిని ఫైన్ లెగ్ దిశగా ఆడి టెస్టులలో మొదటి డబుల్ సెంచరీని సాధించాడు. క్రీజులో నిలదొక్కుకున్నాక వాషింగ్టన్, ద్విశతకం తర్వాత గిల్ బ్యాట్ ఝుళిపించడంతో భారత్ 500 పరుగుల మార్కును అందుకుంది. బ్రూక్ బౌలింగ్‌లో రెండు బౌండరీలతో కెప్టెన్ 250 స్కోరును అధిగమించాడు. హాఫ్ సెంచరీకి సమీపిస్తున్న సుందర్.. రూట్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అవడంతో 144 పరుగుల ఏడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడిరది. రెండో సెషన్‌లో టీమ్‌ఇండియా 31 ఓవర్లలోనే 145 రన్స్ రాబట్టింది. త్రిశతకంపై కన్నేసిన గిల్.. టీ విరామం తర్వాత టంగ్ బౌలింగ్‌లో షాట్ బాల్‌ను ఆడబోయి స్కేర్ లెగ్ వద్ద ఓలీ పోప్‌కు చిక్కడంతో చరిత్రాత్మక ఇన్నింగ్స్ ముగిసింది. ఆకాశ్ (6), సిరాజ్ (8)ను ఔట్ చేసిన బషీర్.. భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు.




## హర్భజన్ సింగ్‌ను ఇమిటేట్ చేసిన ఈశాన్ కిషన్.. వీడియో వైరల్!

ఇషాన్ కిషన్ కౌంటీ క్రికెట్‌లో సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్భజన్ సింగ్ స్టైల్‌లో బౌలింగ్ చేస్తూ ఒక్క పరుగే ఇచ్చాడు. అతని బ్యాటింగ్ ప్రదర్శన కూడా అద్భుతం. సెంచరీ మిస్ అయినా చెప్పుకోదగ్గ స్కోర్ చేశాడు. బజ్జీని ఇమిటేట్ చేసిన వీడియో వైరల్ అవుతుంది. భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరపున ఆడుతున్నాడు. తను ఇటీవల అద్భుతమైన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే ఈసారి తను తన బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ బౌలింగ్ చేయడానికి వచ్చాడు. అక్కడ అతను భారత దిగ్గజ స్పిన్ బౌలర్ హర్భజన్ సింగ్ ను ఇమిటేట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇషాన్ కు నాటింగ్‌హామ్‌షైర్ వర్సెస్ సోమర్‌సెట్ మ్యాచ్‌లో బౌలింగ్ చేసే ఛాన్స్ వచ్చింది. అప్పటికే మ్యాచ్ డ్రా అవుతుందని తేలిపోయింది. మ్యాచ్ చివరి ఓవర్ వేయడానికి ఇషాన్ కు అవకాశం దక్కింది. ఇషాన్ మొదటి నాలుగు బంతులను ఆఫ్ స్పిన్ వేశాడు. ఈ క్రమంలో తను హర్భజన్ సింగ్ యాక్షన్‌లో బౌలింగ్ చేస్తూ కనిపించాడు. ఆ తర్వాత అతను సైడ్ మార్చి, లెగ్ స్పిన్ కూడా వేశాడు. ఇషాన్ ఆ ఓవర్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చాడు. రెండు జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోమర్‌సెట్ మొదటి ఇన్నింగ్స్‌లో 379 పరుగులు చేసింది. దానికి సమాధానంగా నాటింగ్‌హామ్‌షైర్ మొదటి ఇన్నింగ్స్‌లో 509 పరుగులు చేసింది. ఆ తర్వాత సోమర్‌సెట్ తమ రెండో ఇన్నింగ్స్‌లో చివరి రోజు ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. కౌంటీ క్రికెట్‌లో ఇషాన్ కు ఇది రెండో మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఇషాన్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ అద్భుతమైన హాఫ్ సెంచరీ సాధించాడు. ఇషాన్ 77 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 8 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. దీనికి ముందు ఇషాన్ తన కౌంటీ అరంగేట్రంలో కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను యార్క్‌షైర్‌పై కేవలం 98 బంతుల్లో 87 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఈశాన్ 12 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి.

## పాకిస్థాన్‌కు గ్రీన్ సిగ్నల్

**హాకీ టోర్నీల్లో ప్రాతినిధ్యానికి కేంద్రం ఓకే**

భారత్‌లో పర్యటించేందుకు పాకిస్థాన్ హాకీ జట్లకు గ్రీన్‌సిగ్నల్ దొరికింది. ఆసియాకప్‌తో పాటు ప్రతిష్టాత్మక ప్రపంచకప్ టోర్నీల్లో పాక్ జట్ల ప్రాతినిధ్యానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో రెండు టోర్నీల్లో పాక్ పోటీ దిగుతుందా లేదా అన్న అనుమానాలకు ఎట్టకేలకు తెరపడిరది. ఈ విషయాన్ని గురువారం కేంద్ర క్రీడాశాఖ వర్గాలు ధృవీకరించాయి. ఒలింపిక్ చార్టర్‌ను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి.




## గ్రాండ్‌స్లామ్ టైటిల్ మూడో రౌండ్‌కు జొకో



కెరీర్‌లో 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం సుమారు రెండేండ్లుగా వేచి చూస్తున్న నొవాక్ జొకోవిచ్ (సెర్బియా).. ఆ దిశగా తనకు అచ్చొచ్చిన వింబుల్డన్ మరో ముందడుగు వేశాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఆరో సీడ్ జొకో.. 63, 62, 60తో బ్రిటన్ ప్లేయర్ డాన్ ఎవాన్స్‌ను చిత్తుగా ఓడిరచాడు. వరుస సెట్లలో గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకున్న జొకో.. మూడో రౌండ్‌కు ప్రవేశించాడు. మహిళల సింగిల్స్‌లో 8వ సీడ్ పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్.. ? క్యాటీ మ్యాక్‌నాలి (అమెరికా)పై గెలిచి మూడో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆమెతో పాటు రిబాకినా (కజకిస్థాన్), మిర్రా అంద్రీవా, పదో సీడ్ ఎమ్మా నవర్రొ (యూఎస్), డిఫెండిరగ్ చాంపియన్ క్రెజికొవ (చెక్ రిపబ్లిక్) ముందడుగు వేశారు. పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ (భారత్), రెయిస్ వరెల (మెక్సికో) ద్వయం.. 64, 64తో లర్నర్ టైన్, కొవసెవిక్ (యూఎస్) జోడీని ఓడిరచి రెండో రౌండ్‌కు చేరింది.



## బ్యాడ్మింటన్ క్వార్టర్స్‌లో శ్రీకాంత్

భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ కాల్గెరీలో జరుగుతున్న కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో శ్రీకాంత్ 21-19, 21-12తో వాంగ్ పా వీ (చైనీస్ తైపీ)ని ఓడిరచాడు.

## వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీ సెమీస్‌లో హితేశ్, సాక్షి

సెమీస్‌లో హితేశ్, సాక్షి కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు కొనసాగుతున్నది. టోర్నీలో హితేశ్ గులియా, సాక్షి.. సెమీఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాలు ఖాయం చేసుకున్నారు. గురువారం జరిగిన పురుషుల 70 కిలోల క్వార్టర్స్ బౌట్‌లో హితేశ్ 5-0 తేడాతో అల్మాజ్ ఒర్జోబెకెవ్(కజకిస్థాన్)పై అద్భుత విజయం సాధించాడు. కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు కొనసాగుతున్నది. టోర్నీలో హితేశ్ గులియా, సాక్షి.. సెమీఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాలు ఖాయం చేసుకున్నారు. గురువారం జరిగిన పురుషుల 70 కిలోల క్వార్టర్స్ బౌట్‌లో హితేశ్ 5-0 తేడాతో అల్మాజ్ ఒర్జోబెకెవ్(కజకిస్థాన్)పై అద్భుత విజయం సాధించాడు. మహిళల 54కిలోల క్వార్టర్స్‌లో సాక్షి.. బ్రెజిల్ బాక్సర్ తతియాన రెజినా డీ జీససస్ చాగస్‌పై అలవోక విజయం సాధించింది. టోర్నీలో ఇప్పటికే మీనాక్షి (48కి), పూజారాణి (80కి), సంజు (60కి), అనామిక(51కి) పతకాలు ఖాయం చేసుకున్న సంగతి తెలిసిందే.





Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in